


# కరపత్రం

SINCE 2014

శనివారం ఫిబ్రవరి 15 2025 | సంపుటి :0 | సంచిక : 124 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4



# అమెరికా, భారత్


## ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు

అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు

అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది

ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ



అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి.

మిగతాది 2లో

## గ్రామీణ రైతులకు బ్యాంకింగ్ వ్యవస్థ బ్యాక్ బోన్ లాంటిది: భట్టి



గ్రామీణ ప్రాంత రైతులకు బ్యాంకింగ్ వ్యవస్థ ఒక బ్యాక్ బోన్ లాంటిదన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. హైదరాబాద్ మ్యారి గోల్డ్ హోటల్ లో ఏర్పాటు చేసిన నాబార్డ్ రాష్ట్ర క్రెడిట్ సెమినార్ లో స్టేట్ ఫోకస్ పెపర్ 2025-26 ను విడుదల చేశారు భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. భారతదేశంలోనే తెలంగాణ వృద్ధి రేటు గణనీయ సంఖ్యలో పెరిగిందన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ రంగం పై నిర్లక్ష్యం చూపిందని విమర్శించారు.

2 లో

# చంద్రబాబు, KCR వచ్చింది యూత్ కాంగ్రెస్ నుంచే..

### అది యూత్ కాంగ్రెస్ పవర్: సీఎం రేవంత్



హైదరాబాద్: చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని.. వీరితో పాటు పార్టీలోని అగ్ర నాయకులు అంతా యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చిన వారేనని.. అది యూత్ కాంగ్రెస్?కు ఉన్న పవర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ బలం, బలగమని.. యూత్ కాంగ్రెస్ శక్తి ఏమిటో మాకు తెలుసని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని కొనియాడారు.

2లో

**యంగ్ ఇండియా స్కూళ్లకు స్థలాలపై వారంలో నివేదిక ఇవ్వాలి**

2లో

## విద్యారంగంపై రేవంత్ రెడ్డికి కనీస అవగాహన లేదు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు




- నీటిపారుదల, వ్యవసాయ, పట్టణాభివృద్ధి, రియల్ ఎస్టేట్ రంగాలను రేవంత్ సర్కార్ నాశనం చేసినట్టే విద్యారంగాన్ని నాశనం చేస్తోంది అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు.
- విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డికి విద్యారంగంపై కనీస అవగాహన లేదు అని తీవ్ర విమర్శలు చేశారు.
- తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.

2 లో

## కేసీఆర్, రేవంత్ ఇద్దరు కలిసి రండి

### : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఛాలెంజ్



సంగారెడ్డి: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పదేళ్లలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందని కేసీఆర్, రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు.. ఇద్దరు కలిసి రండి.. పదేళ్లలో మోడీ సర్కార్ ఏం చేసిందో చూపిస్తామని ఛాలెంజ్ చేశారు. అలాగే.. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై హరీష్ రావు, కేటీఆర్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. శుక్రవారం (ఫిబ్రవరి 14) కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంగారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలన చేసిందని ఫైర్ అయ్యారు.

బీఆర్ఎస్?తో విసిగిపోయిన ప్రజలు.. మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే.. ఇచ్చిన 420 హామీలు అమలుచేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్‌పై పదేళ్లలో వ్యతిరేకత వస్తే.. కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందని ఎద్దేవా చేశారు.

2లో

## నీళ్ల కోసం మరో పోరాటానికి సిద్ధమవుదాం.. కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చుదాం : హరీశ్‌రావు

నీళ్ల కోసం మరో పోరాటానికి సిద్ధమవుదాం.. 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఆరాటపడిన కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చుదామని సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులకు, ప్రజలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు.



2 లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం ఫిబ్రవరి 15 2025

## కేసీఆర్, రేవంత్ ఇద్దరు కలిసి రండి

మొదటిపేజీ తరువాయి

మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ అప్పుల కుప్పగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. రాష్ట్రంలో ఎలాంటి మార్పు రాలేదని.. మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు.
త్వరలో జరగబోయే మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే.. శాసన మండలిలో వాళ్లు ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా ఉంటారని చెప్పారు. పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ శాసన మండలిని నిర్వీర్యం చేసిందని.. రాష్ట్రంలో అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందని దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారు.. మరీ జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు.
ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం పీఆర్సీ ప్రకటించినా.. రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించే కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు.. ఇప్పుడున్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయన్నారు. 2014లో మోడీ ప్రధాని కాకముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు రూ.26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.

## గ్రామీణ రైతులకు బ్యాంకింగ్ వ్యవస్థ బ్యాక్ బోన్ లాంటిది: భట్టి

మొదటిపేజీ తరువాయి

రానున్న రోజుల్లో నాబార్డ్ ఫ్లోరీ కల్చర్ కు సహకారం అందించాలన్నారు భట్టి. ఆయిల్ ఫాం కల్టివేషన్ అనేది ఇతర దేశాల్లో వెళ్లి చూశాం. అలా మన రాష్ట్రంలో చేయాలి. అన్ని వసతులు ఉన్నాయి కాబట్టి. ఇలాంటివి ఎంకరేజ్ చేయాలి. అర్గానిక్ ఫామింగ్ పై దృష్టి సారించాలి. మహారాష్ట్ర రాష్ట్రలో మామిడి ఎక్కువ ఎగుమతులు చేస్తుంది. కెన్యా దేశంలో మొబైల్ బ్యాంకింగ్ సిస్టం వల్ల గ్రామీణ ప్రాంతాలలో సులువుగా పనులు చేసుకుంటున్నారని అన్నారు భట్టి.
వ్యవసాయం రంగం పట్ల తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుంది . దేశంలోనే తెలంగాణ రాష్టం వ్యవసాయంలో ముందు వరుసలో ఉన్నాం. ఆయిల్ ఫామ్ పంటతో పాటు ఇతర పంటలకు బ్యాంకులు సహాయం అందించాలి. ఎగుమతులకు,స్టోరేజ్ కి సంబంధించి బ్యాంకులు సపోర్ట్ చేయాలి. ఆర్టీకల్చర్ సాంగు విషయంలో చాలా వరకు కోతులతో సమస్య ఉంది. ఈ వైపరీత్యం నుండి బయట పడాలి అంటే మీరు రైతులకు సహాయం చేయాలి. ఇంత భూభాగం ఉండి, ఇన్ని వనరులు ఉండి ఇంకా బయట నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది.
అన్ని రకాల పంటల కోసం రైతు బ్యాంక్ వస్తే బ్యాకింగ్ రంగం వారు రైతుకు ముందు గౌరవం ఇవ్వాలి. కొంత మంది లోన్ ఎగ్గొడితే వారి ఇండ్లకు తాళాలు వేస్తున్నారు. ఇంకొంత మంది అసలే అడగరు. చేత కాకపోతే రైతు వచ్చే సంవత్సరం లోన్ కడతాడు.. కానీ వ్యాపారులు విషయంలో అలా చేయరు మీకు దొరకరు రైతు నీ ఇబ్బంది పెట్టకండి. స్టేట్ ఫోకస్ పేపర్ ప్రజలకు ఉపయోగ పడేలా ఉండాలి అని తుమ్మల అన్నారు.

## ధరణి పోర్టల్‌లో అక్రమ లావాదేవీలపై విచారణ!

ధరణి పోర్టల్ వేదికగా చోటుచేసుకున్న భూముల అక్రమ లావాదేవీలను గుర్తించే కసరత్తును సర్కారు ముమ్మురం చేసింది. ఫోరెన్సిక్ ఆడిటింగ్ నిర్వహించే సంస్థల ఎంపిక, ఏఏ జిల్లాల్లో చేయించాలనే దానిపై దాదాపు నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంది. ధరణి పోర్టల్లో ఆన్‌లైన్ వేదికగా జరిగిన ఈ వ్యవహారంలో గుట్టురట్టు చేయాలంటే సాంకేతికతలో గట్టి పట్టున్న నిపుణులు అవసరమని ఇదివరకే గుర్తించారు. ఇందులో భాగంగా ఆడిటింగ్ నిర్వహించే సామర్థ్యం ఉన్న సంస్థలతో రెవెన్యూశాఖ సంప్రదింపులు జరుపుతోంది. తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన రెండు సంస్థలను తాజాగా పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఇదే తరుణంలో అనుమానాస్పద లావాదేవీలు అధికంగా ఎక్కడ జరిగాయి, ముందుగా ఏ జిల్లాలో ఆడిట్ ప్రారంభించాలనే అంశంలో ఓ నిర్ణయానికి వచ్చిన రెవెన్యూశాఖ సంబంధిత డేటాను రూపొందిస్తున్నట్లు తెలిసింది.రోజూ వేలకొద్దీ అప్‌లోడ్‌లు
పోర్టల్ వేదికగా రాష్ట్రవ్యాప్తంగా రోజూ కొన్ని వేల ఈ–ఫైళ్లు అప్‌లోడ్, డౌన్‌లోడ్ అవుతుంటాయి. తహసీల్దారు/జాయింట్ సబ్ రిజిస్ట్రార్, కలెక్టర్ లేదా జిల్లా ధరణి సమన్వయకర్తల ఆధ్వర్యంలో ఈ–ఫైలింగ్ ద్వారా లావాదేవీలు పూర్తవుతుంటాయి. ఈ సమాచారమంతా సెంట్రల్ సర్వర్‌లో నిక్షిప్తమవుతుంది. ధరణి పోర్టల్ 2020 నవంబరు 2వతేదీ నుంచి పనిచేస్తున్న నేపథ్యంలో లక్షల ఈ–ఫైళ్లు అందులో నమోదయ్యాయి. వాటిలో అక్రమ లావాదేవీలను కనుగొనడం సవాలే. ఈ నేపథ్యంలో ఫోరెన్సిక్ ఆడిట్ ఏఏ నెలలు, తేదీల మధ్య నిర్వహించాలి, జిల్లా కేంద్రం స్థాయిలోనా, మండల కేంద్రం స్థాయిలోనా అనేదానిపై అధికారులు సమాలోచనలు జరుపుతున్నారు. కలెక్టర్లకు ప్రత్యేకంగా అనుమతులు ఇచ్చిన పెండింగ్ మ్యుటేషన్ల జారీ ప్రక్రియలోనూ ప్రభుత్వ భూములకు హక్కులు కల్పించారన్న ఆరోపణలు ఉన్న నేపథ్యంలో దీనిపైనా దృష్టి పెట్టారు. న్యాయ స్థానాలు తీర్పులు ఇవ్వకపోయినా..కొన్ని నకిలీ తీర్పు కాపీలను రూపొందించి జతచేయడం ద్వారా విలువైన భూములను కొందరు దక్కించుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలో వాటి జాబితానూ రూపొందిస్తున్నారు.తొలుత ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, నల్గొండలలో..సాధారణ ప్రక్రియకు భిన్నంగా జరిగిన లావాదేవీలను ముందుగా గుర్తిస్తే.. ఆ తరువాత ఏ కంప్యూటర్ చిరునామాతో అది పూర్తయిందనేది బయటపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# అమెరికా, భారత్ ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ క్రమంలో భారత్–అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్‌ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది. ఇందులో ప్రధాని మోదీ 2019 నాటి అమెరికా పర్యటనలో నిర్వహించిన 'హౌడీ మోదీ', ఆ తర్వాత 2020లో ట్రంప్ భారత్‌కు విచ్చేసినప్పుడు ఏర్పాటుచేసిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు కూడా ఉన్నాయి. ఈ పుస్తకంపై 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యూ ఆర్ గ్రేట్' అని రాసి ట్రంప్ సంతకం చేశారు. అనంతరం పుస్తకంలోని పేజీలను తిప్పుతూ వీరిద్దరూ ఉన్న ఫొటోలను మోదీకి ఆయన చూపించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'భారత ప్రధానికి ఆతిథ్యం ఇవ్వడం చాలా గౌరవంగా భావిస్తున్నా. చాలాకాలం నుంచి ఆయన నాకు గొప్ప స్నేహితుడు. మా మధ్య మంచి అనుబంధం ఉంది' అని కొనియాడారు. అటు మోదీ కూడా ఆయనపై ప్రశంసలు కురిపించారు. 'అమెరికా అధ్యక్షుడి నుంచి నేను నేర్చుకున్నది ఏంటంటే.. ఆయన దేశ ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యమిస్తారు. ఇది అభినందించదగ్గ విషయం. ఆయన లాగే నేను కూడా భారత ప్రయోజనాలకే అధిక ప్రాముఖ్యతనిస్తా' అని భారత ప్రధాని తెలిపారు. ట్రంప్‌తో భేటీ సందర్భంగా మోదీ పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఇరు దేశాల పరస్పర వాణిజ్య, రక్షణబంధం బలోపేతానికి కట్టుబడి ఉన్నట్లు దేశాధినేతలు తెలిపారు. అమెరికా పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ భారత్‌కు తిరుగుపయనమయ్యారు.
భారత ప్రధాని మోదీని అద్భుతమైన నాయకత్వం ఉన్న వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఈ క్రమంలో భారత్‌కు మోదీ లాంటి నాయకుడు ఉండటం గర్వ కారణమని తెలిపారు. చాలా ఏళ్లుగా మోదీ తనకు గొప్ప స్నేహితుడన్న ట్రంప్.. ఆయనను కలవడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. భారత్‌తో మా స్నేహబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందన్నారు. త్వరలో భారత్‌తో ఒక భారీ వాణిజ్య ఒప్పందం జరగనుందని, భారత్, అమెరికా కలిసి పనిచేస్తే, ప్రపంచం ఒక గొప్ప శక్తిగా మారుతుందని వెల్లడించారు
ట్రంప్. ఈ సందర్భంగా ట్రంప్ ఉక్రెయిన్–రష్యా యుద్ధం ముగించడానికి తన కృషి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తాను శాంతి కోసం పనిచేస్తున్నానని, గత పాలకుల కారణంగా అమెరికా పాలన గాడి తప్పిందన్నారు. ఇప్పుడు అమెరికాను తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నానని ట్రంప్ అన్నారు.

# చంద్రబాబు, KCR వచ్చింది యూత్ కాంగ్రెస్ నుంచే..

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం (ఫిబ్రవరి 14) గాంధీభవన్‌లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది.
తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మిట్టపలి వెంకటేష్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టపడి పని చేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని.. అనిల్ యాదవ్, బల్మూరి వెంకటే ఇందుకు నిదర్శమని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వీరిద్దరికి పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. కొందరు పదవులు రావడం లేదని నిరాశ చెందుతున్నారు.. టైమ్ వచ్చినప్పుడు అవకాశాలు వస్తాయి.. ఎవరూ పోరాటం ఆపొద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.
కేసీఆర్ మోసం చేస్తే మనకు అధికారం
దేశంలో ఏ ప్రభుత్వం చేయనంత రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం.. భూమి లేని వ్యవసాయ కూలీలకు రైతు ఆత్మీయ భరోసా కింద ర.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవం కోసం ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్రూమ్ పేరుతో కేసీఆర్ ఊరించి మోసం చేశారని.. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారని అన్నారు.
ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ దేనని అన్నారు. మాకు పాలనే సరిపోతుందని.. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మీరే తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు పదవి ఇస్తామన్నారు. డబ్బులతోనే గెలిచే అవకాశం ఉంటే.. కేసీఆర్ 100 సీట్లు గెలిచే వారని.. సొమ్ముతోనే ఎన్నికల్లో గెలుస్తామనే భ్రమ వీడండని సూచించారు. ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడండని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు.

## నీళ్ల కోసం మరో పోరాటానికి సిద్ధమవుదాం.. కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చుదాం : హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల పనులు ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో అనుసరించాల్సిన కార్యాచరణపై శుక్రవారం సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులతో కోకాపేట లోని తన నివాసంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ జైపాల్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు త్వరలో చేసే పోరాటం గురించి ఈ సమావేశంలో చర్చించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు పనులను వెంటనే పూర్తి చేయాలనే డిమాండ్‌తో, ఆ ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టు ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు.
రెండేళ్ల క్రితం 2022 ఫిబ్రవరి 21న నారాయణ్ ఖేడ్‌లో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అధికారంలోకి వచ్చి 14నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఆ ప్రాజెక్టుల వైపు తొంగి కూడా చూడలేదు. దీంతో సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్, ఆందోల్, సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల సాగు నీరు కలగానే మారింది. దీంతో ప్రభుత్వంలో కదలిక తెచ్చి, ప్రాజెక్టులు పూర్తి చేయించి, దాదాపు 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంగమేశ్వర, బసవేశ్వర సాగునీటి ప్రాజెక్టులపై పోరాటానికి సిద్ధం అవుదామని పిలుపునిచ్చారు. ఆ దిశగా సంసిద్ధం కావాలని సూచించారు.

## యంగ్ ఇండియా స్కూళ్లకు స్థలాలపై వారంలో నివేదిక ఇవ్వాలి: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం కోసం త్వరగా స్థలాలు గుర్తించాలని కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి నియోజకవర్గంలో స్కూళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిపై సీఎం విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్కూళ్లకు స్థలాల సేకరణపై ఆరా తీశారు. గడువులోగా పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.
"స్థలాలు కేటాయిస్తే అనుమతుల పనులు వేగవంతం చేయాలి. స్కూళ్లకు స్థలాలు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలి. అనువుగా లేని చోట ప్రత్యామ్నాయ స్థలం సేకరించాలి. కలెక్టర్లు వీలైనంత త్వరగా స్థలాలు గుర్తించాలి. దీనిపై వారంలోగా నివేదిక ఇవ్వాలి. 105 స్థానాల్లో రెండేళ్లలో పనులు పూర్తయ్యేలా చూడాలి. చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో సరైన వసతులు కల్పించాలి. వర్సిటీ అభివృద్ధి కోసం నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీఎం తెలిపారు.

## విద్యారంగంపై రేవంత్ రెడ్డికి కనీస అవగాహన లేదు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు

పరిగి నియోజకవర్గం కుల్కచర్లలో విద్యార్థి మరణం.. అలాగే బాలానగర్‌లో ఆరాధ్య అనే విద్యార్థిని ఆత్మహత్య చాలా బాధించాయి. విద్యార్థుల మరణాలు అందర్నీ కలిచివేస్తున్నా ప్రభుత్వ పెద్దల్లో మాత్రం చలనం లేదు. గురుకులాల్లో పరిస్థితులు సిగ్గుతో తలవంచుకునేలా మారాయి. గురుకులాల్లో ప్రవేశానికి కేసీఆర్ హయాంలో ఒక్క సీటుకు ముగ్గురు అభ్యర్థులు పోటీ పడేవారు. ఇప్పుడు రేవంత్ హయాంలో పరిస్థితి తలకిందులు అయ్యింది. గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 40 వేల సీట్లకు 80 వేల మంది కూడా అప్లై చేసుకోలేదు. మూడు సార్లు గడువు తేదీ పొడగించినా స్పందన లేదు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.విద్యాశాఖ మంత్రి పదవిని రేవంత్ రెడ్డి తీసుకున్నది విద్యారంగాన్ని కూకటి వేళ్ళతో పెకలించడానికా..? రేవంత్ రెడ్డి ప్రతిభా పాఠశాలల్లో ప్రవేశానికి ఎంట్రన్స్ టెస్ట్‌ను రద్దు చేశారు. ఎంట్రన్స్ టెస్ట్ పెడితే రేవంత్ రెడ్డికి వచ్చిన నొప్పేమిటి..? విద్యారంగంపై రేవంత్‌కు కనీస అవగాహన లేదు. కేసీఆర్ హయాంలో 30కి పైగా ప్రతిభా పాఠశాలలు నెలకొల్పారు. ప్రతిభా పాఠశాలల నుంచి ఎంతో మంది డాక్టర్లు, ఇంజినీర్లు తయారయ్యారు. ఇప్పుడు ప్రతిభా పాఠశాలలను రద్దు చేసే కుట్ర జరుగుతోంది. కేసీఆర్ హయాంలో గురుకుల సిబ్బందికి ప్రతి నెల మొదటి వారంలో జీతాలు వచ్చాయి. ఇప్పుడా పరిస్థితి లేదు. సైనిక దళాల్లో చేరేందుకు కేసీఆర్ హయాంలో భువనగిరిలో ప్రత్యేక పాఠశాల మొదలు పెడితే ఇపుడు దాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోంది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.
కేసీఆర్ హయాంలో గురుకులాల నుంచి మంచి డాక్టర్లు తయారయితే.. ఇప్పుడు 57 మంది విద్యార్థులు శవాలుగా మారారు. గురుకులాల్లో విద్యార్థుల అనీమియాతో చనిపోతున్నారు. మెడికల్ కళాశాలల్లో ఎస్సీ విద్యార్థుల ఫీజులు కూడా ప్రభుత్వం చెల్లించడం లేదు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఏమవుతున్నట్టు..? గురుకులంలో చదివిన రజక కులానికి చెందిన విద్యార్థిని నందిని బ్యాడ్మింటన్‌లో నేషనల్ గేమ్స్‌లో బంగారు పథకం సాధిస్తే ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సాహకం ప్రకటించలేదు. బీసీ విద్యార్థిని అయినందుకే నందినిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదా..? తక్షణమే నందినికి కోటి రూపాయల నజరానా ప్రకటించాలి. ప్రభుత్వానికి సిరాజ్, జరీన్‌లే కనిపిస్తున్నారా..? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు ఫుడ్ పాయిజన్‌కు గురయ్యారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తే వారితో పాటు టీ న్యూస్ రిపోర్టర్‌పై కేసు పెట్టారు. ఆ ఇద్దరు విద్యార్థినులను కూడా పోలీస్ స్టేషన్లో రెండు గంటలు విచారించారు. చదువుకోవాల్సిన విద్యార్థినులను పోలీస్ స్టేషన్లో పెడతారా..? రేవంత్ రెడ్డిది దుర్మార్గపు పాలన. రేవంత్ రెడ్డిని ఎంత తొందరగా ఇంటికి సాగనంపితే అంత మంచిది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# ఎన్నికలొస్తున్నాయ్..
# ఇక నాగా సాధువులొస్తారు

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి

కుంభమేళా చూస్తున్నారుగా..
కుంభమేళా పవిత్ర స్నానాలు చెయ్యడానికి నాగా సాధువులు బిల బిల మంటూ రావడం మనం చూస్తున్నాము. ఆ సాధువులు ఎక్కడి నుండి వస్తారో, స్నానం చేసిన తర్వాత ఆ నాగా సాధువులు ఎక్కడికి వెళతారో ఎవ్వరికీ తెలియదు.వారి అడ్రస్ గాని, వారి నివాసాలు గాని మనకు తెలియదు.అలాగే అవకాశవాద రాజకీయ నాగాలు కూడా గెలిచే పార్టీల బలం చూసి అలా వస్తారు,ఇలా పోతారు.గంగా నది నుండి అమెజాన్ నది వరకు ఇదే పరిస్థితి.అందరి మురికి కడుగుతూ నిరంతరం ప్రవహించే నదీ ప్రవాహం లాంటి వారు పార్టీల కార్యకర్తలు.మెన్ మే కం అండ్ మెన్ మే గో..బట్ ఐ గో ఆన్ ఫర్ ఎవర్..“ఎవరైనా రాని,ఎవరైనా పోని నేను మాత్రం ప్రవహిస్తూనే ఉంటాను”..అని అమెజాన్ నది చెబుతుంది.అవకాశవాదులు వచ్చినా పోయినా..కార్యకర్తలు మాత్రం జీవ నదిలా నిరంతరం ప్రవహిస్తూనే ఉంటారు. పార్టీ కొరకు పని చేస్తూనే వుంటారు.



కౌన్సిలర్లుగా, ఎంపీటీసీ, సర్పంచ్, జెడ్పీటీసీ, మున్సిపల్ చైర్మన్ లుగా పోటీ చేయాలనుకుంటున్న వారు ఇక పార్టీల పవిత్ర స్నానాలు చెయ్యడానికి నాగా సాధువుల వలె వస్తారు. అవసరం తీరిపోయాక వెళ్ళిపోతారన్న ..లౌకిక జ్ఞానం కార్యకర్తలకు బోధపడింది. మొన్న రద్దయిన మేడ్చల్ మున్సిపల్ లో తాజా మాజీ కౌన్సిలర్లు, చైర్ పర్సన్ లు ఏ పార్టీలో గెలిచి ఏ పార్టీ కౌన్సిలర్లుగా అవతారం చాలించారో అందరికీ తెలుసు.ఎంపీటీసీ లు, జెడ్పీటీసీ లు ఒక పార్టీలో గెలిచి, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన పార్టీ గంగలో పుణ్య స్నానాలు చేస్తున్న విషయం అందరూ చూస్తున్నదే.ఇప్పుడు ఈ నదీ పుష్కరాల్లో స్నానం చేసిన వారు, రేపు ఇంకొక నది పుష్కరాల్లో పుణ్య స్నానం చేయడానికి రెడీ అవుతారు.ప్రతి పార్టీలో కార్యకర్తలు మాత్రం తను నమ్మిన పార్టీకి అంకిత భావంతో పని చేస్తూనే ఉంటారు.ప్రతి పార్టీ కార్యకర్త ఈ వలస నాగాలను చూసి మౌనంగా వేదన చెందుతూనే ఉంటారు.తమ పార్టీలో గెలిచి వ్యతిరేక పార్టీలో చేరడం చూసి కార్యకర్తలు ఈ పరిణామాలను భరిస్తున్నారు.వ్యతిరేక పార్టీలో గెలిచి ఇప్పుడు తమ పార్టీలో చేరిన వారిని చూసి కార్యకర్తలు కోపంతో రగిలిపోతున్నారు.12 సం.లకు ఒకసారి కుంభమేళా పుష్కరాలు వచ్చినట్టు, ఐదు సం.లకు ఒకసారి ఎన్నికల మేళా వస్తుంది.కుంభమేళాకు నాగాలు వచ్చిపోయినట్టు, ఎన్నికల మేళాకు ఈ వలస జీవులు వచ్చిపోతారు.ఈ వలస జీవులు ఎన్నాళ్ళు వారి పార్టీలో ఉంటారో, ఎప్పుడు వెళ్ళిపోతారో అర్థం చేసుకున్న జనం కర్రు కాల్చి వాతలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ అవకాశ వాదులను దెబ్బతీయడానికి ఎదురు చూస్తున్నారు.ఒక్క మేడ్చల్ లోనే కాదు, రాష్ట్ర వ్యాప్తంగా ఈ రాజకీయ నాగాల అతిథి నాయకత్వ పాత్రను చూసి కార్యకర్తలు కోపంతో కసితో రగులుతున్నారు.మేడ్చల్ లో నిన్న రద్దయిన మున్సిపల్ కౌన్సిల్ లో తాజా మాజీల చరిత్ర అందరికీ తెలుసు.ఎన్నికల షెడ్యూల్ రాబోతున్నది కాబట్టి, ఇక ఈ రాజకీయ నాగా సాధువులు పార్టీల పవిత్ర స్నానాలకు వస్తారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలు,పంచాయతీ రాజ్ ఎన్నికలు రసవత్తరంగా ఉండబోతున్నాయి.డబ్బు తీసుకుని పార్టీ టికెట్లు ఇచ్చే నాయకులకు, కార్యకర్తలు చుక్కలు చూపించబోతున్నారు.పార్టీ టిక్కెట్లు కొనుక్కుని పోటీ చేసే నాగా అభ్యర్థులకు కార్యకర్తలు పాతాళంలో కపాల మోక్షం కలిగించబోతున్నారు.

**– పార్టీ జెండాలు మోసే కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసే రాజకీయ నాయకత్వాలు జాగ్రత్తగా ఉండాల్సిందే**

ఎన్నికలు షేర్ మార్కెట్ లాంటిదే..
ఏ షేర్ ఆకర్షణీయంగా ఉంటే ఆ షేర్లు కొంటారు.
షేర్ బలహీనపడగానే అమ్మేసి “చేతులు” దులుపుకుంటారు.
రాజకీయం ఒక వ్యాపారం.ఈ సూత్రం తెలిసినవారు అధికారం అనుభవిస్తారు.
పార్టీల సెంటిమెంటల్ కార్యకర్తలు అలాగే గోడకు కొట్టిన మేకుల్లాగా ఒకే చోట ఉండి పోతారు.

**రాజకీయ నాగాలకు జై**

రండి మా పార్టీ గంగలో మునకేసి వెళ్లిపోండి.మీరు వదలిన మలినాలు శుభ్రం చేసి కొత్త నాగాల మురికి శుభ్రం చేయడానికి సిద్ధంగా ఉంటాం.భారత్ మాతాకీ జై.
మా పార్టీ మాతా కీ జై.




# అద్దెకు బాయ్ ఫ్రెండ్
# వాలెంటైన్ డే వికృత రూపం

ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి

- విలువలు లేని, నైతికత లేని వాలెంటైన్ డే పోస్టర్ ఇది.
- బెంగళూర్ లో వెలిసిన పోస్టర్ చూసి ఆడపిల్లల తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు.
- వాలెంటైన్ డే రోజు అద్దెకు బాయ్ ఫ్రెండ్ కావాలా?
- అని బహిరంగంగా పోస్టర్లు అంటించిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఇప్పుడు “సభ్య మానవులు” మొట్టుకుంటున్నారు.
- ఈ వికృత పోస్టర్ చూసి ప్రగతి శీల మహిళా సంఘాలు ఇంకా నోరు విప్పలేదు.
- ఇది కూడా ఒక రకమైన భావ ప్రకటనా స్వేచ్ఛ అని భావిస్తున్నారో ఏమో!




పిల్లల్ని కనడంలో ఎలాంటి ఫీలింగ్ ఉంటుందో తెలుసుకోవడానికే పెళ్లి చేసుకున్నానని మతి లేని ఒక మహిళా ఉద్యమ కారురాలు..గతంలో ఇచ్చిన స్టేట్ మెంట్ భద్రంగా జనం మనసుల్లో నిక్షిప్తమై ఉన్నది. ప్రజల జ్ఞాపకాల్లో పదిలంగా ఉన్నది.అద్దెకు బాయ్ ఫ్రెండ్ అనేది ముఖ్యంగా జపాన్ లో ఒక కల్చర్ గా మారింది. ఈ వికృత విచ్చలవిడి సెక్స్ తో జపాన్ సామాజిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యింది.టెక్నాలజీ లో ప్రగతి సాధించిన జపాన్ ఇప్పుడు విచ్చిన్న సామాజిక పరిణామంతో ప్రమాదంలో పడింది.ఇదే కల్చర్ చైనాలో కూడా ప్రవేశించింది.డబ్బు లేకున్నా, ఆరోగ్యం లేకున్నా ప్రమాదం లేదు.కానీ క్యారెక్టర్ లేని వ్యక్తి, సమాజం జీవచ్చవం లాగా మారడం తథ్యం అని పెద్దలు ఎప్పుడో చెప్పారు.జ్ఞానం శీలం లేని సమాజం చరిత్రలో కలిసిపోతుంది.ఈ శీల రహిత సమాజ నిర్మాణానికి మతిలేని ప్రగతి శీల వాదం ఇప్పటికీ సమాజాన్ని భ్రష్టు పట్టించడానికి పని చేస్తూనే ఉన్నది.ఈ వాలెంటైన్ విష సంస్కృతిని ఎవ్వరూ సమర్థించరు.జీవన పోరాటంలో తలమునకలైన తల్లిదండ్రులు తమ పిల్లల్ని గమనించాలి..ఇఫ్ క్యారెక్టర్ ఈజ్ లాస్ట్..ఎవ్విరీ తింగ్ ఈజ్ లాస్ట్..అనే నీతి సూత్రం పిల్లలకు నేర్పాలి.విదేశీ మోజులో జీవితాలు కోల్పోయిన తర్వాత ఈ జీవితం నిస్సారంగా మారుతుంది.తల్లిదండ్రులు,
ఉపాధ్యాయులు,పెద్దలు...పిల్లలకు మంచి నడక, మంచి నడత నేర్పాలి.అద్దెకు బాయ్ ఫ్రెండ్ అన్న వారు..చివరికి భర్తలను కూడా అద్దెకు తెచ్చుకుంటారు.ఇది కాదు మన సంస్కృతి, ఇది కాదు మన ప్రగతి.జ్ఞానం శీలం తో సమాజాన్ని ఒక్కటిగా మార్చాలని, విశ్వ హిందూ పరిషత్ నేషనల్ స్పోక్స్ పర్సన్ డాక్టర్ రావినూతల శశిధర్ గారు నిన్న హైద్రాబాద్ లో జరిగిన ఒక సమావేశంలో మాట్లాడుతూ .. ఈ విష సంస్కృతిని నిర్దాక్షిణ్యంగా రూపు మాపాలని అన్నారు.వాలెంటైన్ డే ఉచ్చులో మన భావి తరం పడకుండా అందరూ జాగ్రత్త పడాలని కోరారు.



## కులగణన సర్వేతో 200 కోట్లు వృధా

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి

తెలంగాణలో కులగణన సర్వేతో రూ.200 కోట్లు వృధా చేశారని బీఆర్ఎస్ MLA కేపీ వివేకానంద ఆరోపించారు. రేవంత్ సర్కార్ 2 నెలల్లో రూ.200 కోట్లు వృధా చేసిందని, కులగణన సర్వేతో వాళ్లు బలహీన వర్గాల వారిని గాయపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వేను సరిగా చేయడం చేతకాని ప్రభుత్వం, మంచి పాలన ఎలా అందిస్తుందని కేపీ ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ ఏదీ చేసినా తిరోగమనమే అని, అన్నింటా అభాసు పాలవుతోందని MLA ఎద్దేవా చేశారు

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి.

**– ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి.**
**– ఏ. వెంకన్న సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు**




**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 14.**
శుక్రవారం రోజున సెంటనరీ కాలని లో సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 20న జరిగే చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 వాగ్దానాలను, 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న హైదరాబాదులో నిర్వహించే భారీ నిరసన ప్రదర్శన,సభకు ప్రజలు భారీ ఎత్తున కదిలి జయప్రదం చేయాలని సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఏ వెంకన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏ వెంకన్న పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికీ పక్కా గృహాలు,వ్వాలని, మహిళలకు 2500/-రూపాయలు ఇవ్వాలని అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని,నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, వైద్య సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు నాయకులు కే రాములు, సిహెచ్ చంద్రమౌళి, డి రవి, హెచ్ రాజు నాయక్ , ఎం లక్ష్మి , కే లక్ష్మి, యూ స్వప్న, కే స్వామి, ఏ లక్ష్మి, రుక్మిణి. తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన గాదె సుధాకర్:



**కరపత్రం పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: అంతర్గాం:ఫిబ్రవరి 14**
అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామం లో కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో మహమ్మద్ ఫరీదా మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మహ్మద్ ఫారిదా కి శ్రద్ధాంజలి ఘటించి, దశ- దిన కార్యక్రమనికి 25 కిలోల బియ్యంతో పాటుగా 5 లీటర్ల నూనె అందజేసిన గాదె సుధాకర్.ఈ కార్యక్రమం లో ముదిరాజ్ కుల పెద్దమనిషి ఐలవేణి లింగయ్య ,రాయిల్ల లింగయ్య, ఐలవేణి భీమయ్య, గాదె భూమయ్య, లగిశెట్టి శంకర్,ఉత్తమ్ పోచయ్య,స్ రమణయ్య, ఈర్ల మల్లేస్,మామిడాల రాయబోసు భాదిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ దేవాలయానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

**– ఆలయ అర్చకులు సీఏస్ రంగరాజన్ ని పరామర్శించారు**

**“ కరుణాకర్ మల్లిగారి,కరపత్రం మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి “**
బాలాజీ స్వామికి, శివునికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.
ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు.ప్రపంచ మానవ కల్యాణాన్ని కోరుకునే గొప్ప దేశం భారతదేశం సనాతన ధర్మంతో,గొప్ప విశ్వాసాలతో వర్ధిల్లుతుంది. సర్వేజనే సుఖినోభవంతు అనుకునే దేశం.భారతదేశంలో అనేక రకాల వైవిధ్యాలు సంస్కృతి సంప్రదాయాలు విశ్వాసాలు ఉన్నాయి. ఎంతో మంది భక్తుల కోరికలు తీర్చే దేవాలయం చిలుకూరు బాలాజీ దేవాలయం.500 సంవత్సరాల క్రితం స్వయంభువుగా వెలసిన దేవాలయం.అనాదిగా వంశపారపర్యంగా ఇక్కడ పూజారులు స్వామివారికి సేవ చేసుకుంటూ వస్తున్నారు. కానీ మన సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా మనవాళ్లను హింసించే తీరు సభ్య సమాజమే అసహ్యించుకుంటుంది.
తెలంగాణ పోలీస్ ఈ ఘటన ఎందుకు జరిగింది, ఎవరి ప్రోద్భలంతో జరిగింది, దీన్ని పర్యవసనాలు ఏంటి నిగ్గు తేల్చుతుందనినమ్ముతున్నానుఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నాను.ప్రజల విశ్వాసాలను నమ్మకాన్ని ప్రజల ఆలయాలను కాపాడాల్సిన కర్తవ్యం ప్రభుత్వం మీద ఉంది.రంగరాజన్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణస్వీకారనికి తరలిన జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 14**
యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండలం పక్షాన గాంధీభవన్ ప్రమాణ స్వీకారోత్సవానికి యువకులంతా పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా భవిష్యత్తులో పార్టీ మరింత పటిష్టం చేయడం కోసం, పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడప గడపకు చేరవేసే విధంగా యువజన కాంగ్రెస్ ముందుంటుందని అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని స్థానిక మోత్కులగూడెం చౌరస్తా నుండి యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది.లిఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు రవి, అజయ్, వెంకటేష్, యువజన నాయకులు జావిద్, శివ, సతీష్, సల్మాన్, రాకేష్, అస్రఫ్, సురేష్, పవన్, రాజు, రవి, రాజేష్, ఆదర్శ్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

## నూతన తాహసీల్దార్ ను సన్మానించిన రత్నాపూర్ గ్రామస్తులు



**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 14.**
రామగిరి తహసీల్దార్ పి. సుమన్ ను శుక్రవారం రత్నాపూర్ గ్రామస్తులు సన్మానించారు. ఆయన ఇటీవల ముత్తారం మండలం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, మండల బిజెపీ అధ్యక్షులు కొండు లక్ష్మణ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రాపు ప్రశాంత్ మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, బొంగురాల రవి, గెల్లుచేమంతి కృష్ణ, రైతు నాయకులు బర్ల వెంకన్న, భద్రపు కృష్ణమూర్తి, కొప్పుల రవీందర్ రావు, మండల శంకర్, దాసరి మల్లన్న, జక్కుల సది, సాగర్ల తిరుపతి, మండలి శీను, ఎరుకలి బక్కయ్య,మెడగొండ మధుకర్, ఖండే కొమురయ్య, ఖండే ఓదేలు, తోగరుశ్రీహరి స్వామి, శ్రీనివాస్, జక్కుల శివ, నార్ల వినోద్, బెజ్జల చిన్న రమేష్, కొవ్వూరి బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్యారా నగర్ నల్లవల్లి గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న డంపు యాడు అనుమతులు రద్దు చేయించండి

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఎంపీ రఘునందన్ రావుకు మెమొరండం సమర్పిస్తున్న డా.అశోక్ కుమార్ పటేల్
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎంపీ రఘునందన్ రావు తక్షణమే స్పందన
- కేంద్ర ఎయిర్ఫోర్స్ అకాడమీ మంత్రులతో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు

**కరపత్రం దినపత్రిక ఫిబ్రవరి 14, సంగారెడ్డిజిల్లాప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా గుమ్మడాల మండలం ప్యారా నగర్ నల్లవల్లి గ్రామాల పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు రైతుల శ్రేయస్సును గ్రామాల అభివృద్ధిని మరిచి పచ్చటి అడవులతో పంట పొలాలతో సస్యశ్యామలంగా ఉన్నటువంటి



గ్రామాలను నాశనం చేసే విధంగా పట్టణాల నుండి కలుషిత చెత్తాచెదారని తీసుకొచ్చి పచ్చటి ప్రకృతితో ఉన్నటువంటి అడుగులను నరికించి చెత్తను డంపు చేయడం, డప్పు చేసినటువంటి చిత్తాచదారం నుండి బ్యాక్టీరియా దుమ్ము దులితో గాలిలో కలుస్తమై చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలతో పాటు పలు జిల్లాల గ్రామాలకు వ్యాప్తి చెంది అనారోగ్యాలకు గురయ్య ప్రమాదం ఉందని, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాల్సినటువంటి అధికారులు ప్రభుత్వం నేడు ప్రజా శ్రేయస్సును మరిచి డంపు యాడ్ ఏర్పాటు చేయడం ప్రజలకు ప్రమాదకరమని వెంటనే అనుమతులు రద్దు చేయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు ను కోరుతూ మెమోరండం సమర్పించడం జరిగింది, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎంపీ రఘునందన్ రావు స్పందిస్తూ సమస్య పరిష్కారం కోసం కేంద్ర ఎయిర్పోర్ట్ అకాడమీ మంత్రి తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తక్షణమే డంపు యాడు అనుమతులు రద్దు చేయడం కోసం చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది.

## మేము భూములు ఇవ్వలేం...తేల్చి చెప్పినా రైతులు

- గ్రామ దేవత బొడ్రాయికి, మండల తహసీల్దార్ కు వినతిపత్రం

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 14.**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధి రామగిరి మండలం మేడిపల్లి శివారులోని భూములను ఇండస్ట్రియల్ పార్కు ఇవ్వలేమని రైతులు తేల్చి చెప్పారు. ఈ మేరకు రత్నాపూర్ గ్రామంలో శుక్రవారం రైతులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. 2008వ సంవత్సరంలో 150 ఎకరాల భూమి ప్రభుత్వం తీసుకుందని, మరల 250 ఎకరాలు తీసుకోవడానికి నిర్ణయించిందని దీనిని రైతులందరూ వ్యతిరేకిస్తున్నామని వారు తెలిపారు. ఇప్పటికే మా భూముల నుండి రైల్వే లైన్, గ్యాస్ పైప్ లైన్, పెద్ద టవర్ల లైన్, ఎల్లంపల్లి పైప్ లైన్ పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ భూములు కూడా పోతే మాకు తినడానికి తిండి కూడా కరువవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికీ ఇదే ఒక గ్రామాన్ని ఎందుకు ఎంచుకుంటున్నారని మండల



బిజెపీ అధ్యక్షులు కొండు లక్ష్మణ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రాపు ప్రశాంత్ ఆరోపించారు. ఈ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినప్పుడే మా భూములపై కన్ను వేశారని అర్థమైందని వారన్నారు. ఏది ఏమైనా రైతుల భూములు గుంజుకుంటే ఊరుకోమని హెచ్చరించారు. గ్రామ సభ ఏర్పాటు చేయకుండా భూములకు అధికారులు తీర్మానం చేస్తే కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న సందర్భంలో భూములు తీసుకుంటున్నట్టు పబ్లికేషన్ ఎలా చేశారని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా గ్రామ దేవత అయిన బొడ్రాయి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. తదనంతరం



రామగిరి తాహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.సుమన్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, బొంగురాల రవి, గెల్లుచేమంతి కృష్ణ, రైతు నాయకులు బర్ల వెంకన్న, భద్రపు కృష్ణమూర్తి, కొప్పుల రవీందర్ రావు, మండల శంకర్, దాసరి మల్లన్న, జక్కుల సది, సాగర్ల తిరుపతి, మండలి శీను, ఎరుకలి బక్కయ్య, మెడగొండ మధుకర్, ఖండే కొమురయ్య, ఖండే ఓదేలు, తోగరుశ్రీహరి స్వామి, శ్రీనివాస్, జక్కుల శివ, నార్ల వినోద్, బెజ్జల చిన్న రమేష్, కొవ్వూరి బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య గిరీంద్రస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి...

- అరుదైన ఆలయానికి కొత్త హంగులు...
- భక్తులకు సౌకర్యాల కల్పన ...
- బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే సత్యనారాయణ

**కరపత్రం శంకరపట్నం ఫిబ్రవరి 14**
కోరికలు తీర్చి భక్తుల ఇండ్లలో కొంగుబంగారమై వెలిసే దశ అవతారాల్లోని ఒక అవతారమైన శ్రీ మత్స్య గిరింద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం,శంకరపట్నం మండలం, కొత్తగట్టు గ్రామంలోని గుట్టపై గల శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని స్వామివారికి పట్టు వస్త్రాలు, పూలమాల సమర్పించి, బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే సత్యనారాయణ ప్రత్యేక పూజలు, నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడారు. దశ అవతారా లోని ఒక అవతారమైన శ్రీ మత్స్య గిరింద్ స్వామి కోరిన కోర్కెలు తీర్చి కొంగుబంగారమై







భక్తుల ఇండ్లలో వెలిసే, శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి దేవస్థానం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మానకొండూర్ నియోజకవర్గం పరిధిలో ఉండడం, ఆ స్వామివారిని దర్శించుకోవడం, చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మత్స్యగిరీంద్ర స్వామి వారి కరుణాకటాక్షాలతో కొత్తగట్టు గ్రామ ప్రజలే కాకుండ నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు, కొండపైన కొలువైన ఈ ఆలయం పరిసరాలు అహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగి ఉండడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుందన్నారు.కొత్తగట్టు ఆలయానికి కొత్త హంగులు...తాను ఎమ్మెల్యేగా అయినప్పటి నుంచి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించానని, ఈ ఆదాయానికి కొత్త హంగులు కల్పిస్తానని ఆయన చెప్పారు. ఈ క్రమంలోనే తాను చేసిన కృషి వల్లనే ఆలయం దశలవారీగా అభివృద్ధి చెందుతోందని, ఈ ఆలయంలో భక్తుల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ప్రభుత్వము సకల సదుపాయాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగట్టు దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి జిల్లా కార్యదర్శి బండారు తిరుపతి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు పద్మ, కొత్తగట్టు గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు తిరుపతి, ఈవో సుధాకర్, ఆలయ ప్రధాన అర్చకులు శేషం మురళీధర్ ఆచార్యులు, వేద పండితులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలు కై ఉద్యమిద్దాం

- చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం:
- అఖిలభారత రైతు-కూలీ సంఘం రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య:

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: అంతర్గాం:ఫిబ్రవరి కరపత్రం**
ఆరు గ్యారంటీల అమలు కై ఉద్యమిద్దామని,చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామని,అఖిలభారత రైతు-కూలీ సంఘం రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలోని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయ ఆవరణలో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20 తారీకున "హైదరాబాద్ ఇందిరా పార్క్" వద్ద జరుగు "బహిరంగసభ"కు వేలాదిగా ప్రజలు తరలిరావాలని "చలో హైదరాబాద్" పోస్టర్స్ ను వారు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత రైతు-కూలీ సంఘం(ఎ ఐ కెఎం ఎస్) రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య హాజరై మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల నాడు ప్రకటించిన 6 గ్యారంటీల హామీని పూర్తిగా అమలు జరపడంలో విఫలమైందని దుయ్యబట్టారు.ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, అలాగే అర్హులైన పేదలందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. ఒకపక్క రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు పెరిగిపోయి అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కనీసం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేసే వరకు ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని, ఇందులో భాగంగానే ఈనెల 20న "హైదరాబాద్ ఇందిరా పార్క్" వద్ద జరుగు "సభ"కు ప్రజలు, ప్రజాస్వామికవాదులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొల్లూరి మల్లేష్, గుండేటి మల్లేష్, డివిజన్, మండల నాయకులు పైడిపల్లి రమేష్, ఈదునూరి బాబు, పోచయ్య, జంపయ్య, స్వామి, కుమార్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు కోడిపుంజుల స్వప్న, పి అమృతమ్మ, ఎన్ రాజక్క తదితరులు పాల్గొన్నారు.

## వరుస చోరీల కు పాల్పడుతున్న కాపర్ వైర్ దొంగల అరెస్ట్

**కరపత్రం రామగిరి ప్రతినిధి, ఫిబ్రవరి 14.**
గత కొద్ది రోజులుగా మండలంలోని బేగంపేట్, ఆదివారం పేట, సుందిళ్ల, ముస్త్యాల, మంథని మండలం, అంతర్గాం మండలంలో ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్ ఎత్తుకెళ్లిన దొంగలను అరెస్టు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మోటం దేవేందర్, మోటం అజయ్, మోటం రాంబాబు, సజ్జ శిరీష ఒక ముఠాగా ఏర్పడి ట్రాన్స్ఫార్మర్ల నుంచి కాపర్ వైర్ దొంగలించి అమ్మడం మొదలుపెట్టారు. సుమారు



తొమ్మిది ట్రాన్స్ఫార్మర్ నుండి కాపర్ వైర్ చోరీకి గురయింది. దొంగలించిన కాపర్ వైర్ ను అమ్మడానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి చెందిన గంగాధర్, రాములు లను, సంప్రదించి కాపర్ వైర్ అమ్ముతుండగా ముందస్తు సమాచారం మేరకు ఎస్సై చంద్రకుమార్ తన సిబ్బందితో మోటం దేవేందర్ ఇంటి వద్ద పట్టుకొని ఆరుగురు వ్యక్తులను ఆదుపులోకి తీసుకోవడం జరిగింది. వీరి వద్ద నుండి 35 కిలోల కాపర్ వైర్, రెండు బైకులను స్వాధీనం చేసుకుని రిమాండ్ చేయడం జరిగింది.